**Prime Minister Dr Manmohan Singh inaugurated Biodiversity Commemorative Pylon on 16th Oct 2012 at Biodiversity Park, Hyderabad**

**జీవ వైవిధ్య సదస్సు చిహ్నం 'పైలాన్' ను ఆవిష్కరించిన ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్**

International Biodiversity Conferences held from 1st October 2012 at Gachibowli, Hyderabad. On 16th October 2012 Prime Minister Dr Manmohan Singh attened to the International Biodiversity Conferences.

Prime Minister Dr Manmohan congratulated Chief Minister N. Kiran Kumar Reddy on 16th October 2012 for the successful conduct of the CoP-11 in Hyderabad. Dr Manmohan Singh also inaugurated the biodiversity commemorative pylon at the Biodiversity Park.

At the Begumpet airport lounge, at the time of the Prime Minister's ceremonial send-off on 16th Oct 2012 evening, Dr Singh complemented Mr Kiran Kumar Reddy on the "wonderful construction" of the biodiversity pylon at Gachibowli cross roads.

The Pylon, a state government initiative, took 90 days from conception to completion. The actual construction took 58 days. Fixing the stone weighing 800 kg on the pylon was the biggest challenge. The pylon was designed by Genesis Planners Pvt Ltd and constructed by S & S Green Projects Pvt Ltd with coordination by Ram Digi Media Pvt Ltd.

హైదరాబాద్ లో 1 అక్టోబర్ 2012 నుండి జరుగుతున్న అంతర్జాతీయ జీవ వైవిధ్య సదస్సులకు 17 అక్టోబర్ 2012న ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బయో డైవర్సిటీ పార్క్ లో ప్రధాని గారు జీవ వైవిధ్య సదస్సుకు చిహ్నంగా ఏర్పాటు చేసిన భారీ పైలాన్ ను ఆవిష్కరించారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య సదస్సును ప్రతిబింబించేలా భారీ వ్యయంతో ఈ స్మారక స్థూపాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ ప్రత్యేకంగా ఒక మొక్కను నాటారు. సదస్సులో పాల్గొన్న వివిధ దేశాల ప్రతినిధులు కూడా ఇక్కడ మొక్కలు నాటారు.

అంతర్జాతీయ జీవ వైవిధ్య సదస్సును నగరంలో విజయవంతంగా జరగడానికి కృషి చేసిన గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి గార్లను ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ ప్రత్యేకంగా అభినందించారు. సదస్సులో పాల్గొని ఢిల్లీకి వెళ్లే ముందు బేగంపేట విమానాశ్రయంలో వీరితో మాట్లాడిన ప్రధాన మంత్రి పైలాన్ నిర్మాణం అద్భుతంగా ఉందని ప్రశంసించారు.

**ప్రధాని మన్మోహన్ సింగ్ గారికి జీవ వైవిధ్య సదస్సుల గురించి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి గారి వివరణ:**

జీవ వైవిధ్య ప్రాధాన్యతను వివరిస్తూ, సభ్య దేశాల పేర్లున్న పైలాన్‌ను రూ.2.7 కోట్ల వ్యయంతో నిర్మించారు. మానవజన్మకు 23 పురుష క్రోమోజోములు, 23 స్త్రీ క్రోమోజోముల అవసరాన్ని ప్రతిబింబించేలా ఈ స్థూపాన్ని 46 అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేశారు. ప్రకృతి, మానవుడు, కణాన్ని ప్రతిబింబిస్తూ దాని చుట్టూ మూడుదశల్లో ప్రాకారం నిర్మించారు. భారతీయ ఆధ్యాత్మిక జీవనంలో ప్రధానమైన రుద్రాక్షమాలలో 108 రుద్రాక్షలుండటాన్ని దృష్టిలో ఉంచుకుని స్థూపం వద్ద 108 ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేశారు. సౌర వ్యవస్థను, పంచభూతాలతో మనిషికున్న సంబంధాన్ని ప్రతిబింబించేలా ఈ పైలాన్ తీర్చిదిద్దారు. పైలాన్ దగ్గర నిలబడి చూస్తే మనిషి అవతరణ ఎలా అన్న విషయం అవగాహన అవుతుందని ఓ అధికారి చెప్పారు. ఇక్కడ 14 ఎకరాల్లో జీవ వైవిధ్య పార్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి గారు వివరించారు.

కార్యక్రమంలో కేంద్ర మంత్రి పల్లంరాజు, ఎంపీ టి. సుబ్బరామిరెడ్డి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, మంత్రులు గీతారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, డీకే అరుణ, అహ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు.